www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
బుధవారం 8 మే 2024 పేజీలు : 5



హలో ఖమ్మం..

# మూడో నెంబర్ గుర్తుందా..

- మన రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- ఈనెల 13న 3వ నంబర్ హస్తం గుర్తుపై ఓటెయ్యాలి...
- ఆర్ఆర్ఆర్ ని గెలిపించండి
- సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పిలుపు
- కమాన్ ఖమ్మం అంటూ వెంకీమామ సందడి...
- ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి

2లో..



అమ్మా..అక్క... బాబూ.. తాతా.. చెల్లి.. తమ్ముడూ ఈవీఎంలో మూడో నెంబర్ "గుర్తుం"దా...! అదేనండి మన హస్తం గుర్తు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో మన ఆర్ఆర్ఆర్ కి ఓటు వేసి గెలిపించండి అంటూ సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పేర్కొన్నారు. ఖమ్మంలోని మయూరి సెంటర్ నుంచి పాత బస్టాండ్, జెడ్పీసెంటర్, పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్ వరకు రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి, అభ్యర్థి ఆర్ఆర్ఆర్ పాల్గొన్న ఈ రోడ్ షోలో వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...! అక్కడ భద్రాచలంలో శ్రీ రాముడు... ఇక్కడ ఖమ్మంలో రఘురాముడు... అలాంటి రఘురాముడికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. అందరికీ "గుర్తుం"ది...! కదా...మే 13..! ఆ రోజు ఈవీఎంలో మూడో నెంబర్ హస్తం గుర్తుకు వేయండి. ఓటు వేయడం మన బాధ్యత... మన హక్కు.... అంటూ పిలుపునిచ్చారు.

ఖమ్మం /తల్లాడ
(అక్షరంన్యూస్) ఖమ్మం



## జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్‌ల తనిఖీ



**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాయకన్ గూడెం చెక్ పోస్ట్, తిరుమలాయపాలెం మండలం, సుబ్లేడ్ క్రాస్ రోడ్ లో గల జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి తనిఖీ చేశారు. ఈనెల 13 వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణ జరుగకుండా పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. సరిహద్దు ఇరువైపులా వచ్చి పోయే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.

2లో..

పదేళ్లలో ప్రజల అవసరాలను గుర్తించింది

## కేసీఆర్ సర్కారే..

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల అవసరాలను గుర్తించింది కేసీఆర్ సర్కారేనని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ ఆనాడు రైతులకు, ప్రజలకు కష్టాలు రాకుండా కేసీఆర్ చూశారని, ప్రతి పల్లెను ప్రగతిబాటలో నడిపించాలనే గొప్పగా ఆలోచన చేసి కార్యాచరణ చేసిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు. అయితే పదేళ్లు గొప్పగా పరిపాలన చేసినా ప్రజలు మార్పు కోరుకున్నారని, ఆ మార్పుతో ప్రజలకు గోస తప్ప మేలు జరిగిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మరియు కేసీఆర్ కుటుంబంపై కుట్ర పూరితంగా చేసిన విష ప్రచారాలతోనే ప్రజలు మార్పు కోరుకున్నారని ఆయన అన్నారు. ఈనాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ అప్పులు చేశారని అసత్య ప్రచారాలు చేస్తూ బదనాం చేస్తున్నారని, అయితే ఆ అప్పులు ప్రాజెక్టుల నిర్మాణాలకే అయ్యాయే కానీ ఎక్కడా ఒక్క పైసా దుర్వినియోగం చేయలేదన్నారు. ప్రాజెక్టులు నిర్మాణం చేసి లక్షల ఎకరాలను సాగులోకి తీసుకువచ్చామన్నారు.



2లో

## వడగాండ్లకు నేలరాలిన వడ్లు

- తడిసి ముద్దయిన ధాన్యం
- దెబ్బతిన్న మామిడి తోటలు



**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** వడగండ్ల వాన కురియడంతో అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిలించింది. ఇప్పటికే కోత కోసిన ధాన్యం తడిసి ముద్దయింది. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలు మంగళవారం మిగతా2 లో..

# హలో ఖమ్మం.. మూడో నెంబర్ గుర్తుందా..

(మొదటి పేజీ తరువాయి)

హలో ఖమ్మం..ఖమ్మం.. కాంగ్రెస్ నుంచి మన రఘురాం రెడ్డికే భారీ విజయ అందించాలి.. అంటూ సినీ హీరో, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి స్వయానా వియ్యంకుడు అయిన దగ్గుబాటి వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం అభ్యర్థి రఘురాం రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. నగరంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అభ్యర్థి రఘురాం రెడ్డితో కలిసి మయూరి సెంటర్ నుంచి.. ఐటీ హబ్ వరకు రోడ్ షో గా ముందుకు సాగుతూ.. జెడ్పీ సెంటర్, ఇలెందు క్రాస్ రోడ్లలో ప్రసంగించారు. అశేషంగా తరలివచ్చిన అభిమాన జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

ఖమ్మం.. ఖమ్మం.. ఖమ్మం.
అంతా ఎలా ఉన్నారు.
నేను ఇక్కడికి ఎందుకోచ్చాను అంటే..?
పేరు మీ అందరికీ తెలుసు కదా..
అదే.. మన రఘురా%శీ% రెడ్డి.
గుర్తు గుర్తుంది కదా.. హస్తం.
ఏం చేయాలో.. తెలుసుగా..
ఈ నెల 13వ తేదీన..
ఈవీఎం లో 3వ నంబర్ బటన్ నొక్కి.. హస్తం గుర్తు పై ఓటేద్దాం. ఎనీ సెంటర్.. సింగిల్ హ్యాండ్ రఘురాంరెడ్డి. మంచి మెజారిటీ ఇచ్చి గెలిపిద్దాం"

అని విక్టరీ వెంకటేష్ ఖమ్మం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావెద్, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, తుమ్మల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎనీ టైం... ఎనీ సెంటర్ అంటూ వెంకీ మామ సందడి..**

ఎనీ టైం ... ఎనీ సెంటర్... సింగిల్ హ్యాండ్ రఘురాముడు... ఖమ్మం... ఖమ్మం... ఖమ్మం.... కమాన్ అంటూ సినీ హీరో వెంకీ మామ నగరంలో సందడి చేశారు. మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగిన రోడ్ షో లో ఖమ్మం ప్రజానీకం వెంకటేష్ ను చూసేందుకు ఉత్సాహకత చూపారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన రోడ్ షో ఆద్యంతం ఖమ్మం ప్రజానీకాన్ని అలరించింది. అడుగడుగునా వెంకటేష్ కు నీరా'జనం' పలికారు. అభివాదం చేస్తూ... హస్తం గుర్తుకు ఓటు వేసి ఆర్ఆర్ఆర్ ను గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు.

# తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్...

**ఖమ్మం/తల్లాడ మే 7 (అక్షరంన్యూస్):** ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. మంగళవారం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని సూచించారు. సామజిక మాధ్యమాలలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే డ్రగ్స్ నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు ముమ్మరం చేయాలని, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. కేసుల నమోదు



విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు.

# కారు దిగి... హస్తం గూటికి చేరిన తాజా మాజీ సర్పంచ్‌లు

**- చిగురుమామిడి మండలంలో బిఆర్ఎస్ కు భారీ షాక్**

**- కాంగ్రెస్ అంటేనే చిగురుమామిడి, చిగురు మామిడి అంటేనే కాంగ్రెస్....**

**- అసెంబ్లీ ఎన్నికల్లో, హుస్నాబాద్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండలం చిగురుమామిడి**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ గీ కురు రవీందర్**

**కరీంనగర్ /చిగురుమామిడి/ మే 07 (అక్షరం న్యూస్):** చిగురుమామిడి మండలం లోని, బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు తాజా మాజీ సర్పంచులు ,ఉప సర్పంచ్లు, జిల్లా నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ సపక్షంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో రెకొండ సర్పంచ్ పిట్టల రజిత, నవాబుపేట సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, ముధి మాణిక్యం ఉప సర్పంచ్ ముంజ శిరీష, మాజీ సింగిల్ విండో చైర్మన్ చిట్టమల్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు పన్యాల శ్యాంసుందర్ రెడ్డి, కల్వల రాజేశ్వర్ రెడ్డి, కూన మహేందర్, చాడ వేణు మాధవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంగళవారం చిగురు మామిడి మండల కేంద్రంలోని రాహుల్ కాలేజీ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ మండల శ్రేణుల ముఖ్య సమావేశం పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ ఫ్లోర్ లీడర్ గికురు రవీందర్ హాజరైనారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనెల 13వ తారీకు జరగబోయే కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావు గారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కి,హుస్నాబాద్ నియోజకవర్గం లో నాలుగువేల పైచిలుకు,అత్యధిక మెజార్టీ ఇచ్చిన చిగురు మామిడి, మంత్రి పొన్నం గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త కు, ప్రజలకు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే చిగురు మామిడి, చిగురు మామిడి అంటేనే కాంగ్రెస్ అని అన్నారు. బిజెపి పాలనలో దేశ ప్రజలు విసిగిపోయారని, కేవలం హిందూ మతం, రామ మందిరం అనే నినాదంతో వెళుతుంది తప్ప పేద ప్రజల అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనను, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఈ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలను అందేలా చర్యలు తీసుకుంటున్నందుకు కాంగ్రెస్ పాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు అందే సురేష్, ఆయాగ్రాముల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గాదపాక సునీల్, పచ్చిమట్ల జగన్, ఠాకూర్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## వడగాండ్లకు నేలరాలిన వడ్లు

(మొదటి పేజీ తరువాయి)

రోజున మధ్యాహ్నం మూడు గంటల పాటు వడగండ్ల వానకు మండలంలోని ఐకెపి కేంద్రాలలో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దాయి రైతులకు నష్టానికి గురిచేసింది ఇది ఇలా ఉంటే పలు గ్రామాలలో మామిడి తోటలు దెబ్బతిన్నాయి. వడగళ్ల వర్షంతో రైతులకు కడగండ్లు మిగిలాయి. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చి ఆరబెట్టడంతో వర్షర్పణం అయింది.రైతన్నలకు తీవ్ర నష్టం జరిగింది. కావున సంబంధిత అధికారులు దీనిని దృష్టిలో ఉంచుకొని రైతన్నలకు ఎటువంటి నష్టం చేకూర్చకుండా తమకు నష్టపరిహారాన్ని అందించేలా ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్‌ల తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

తనిఖీల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు పాటిస్తూ... ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలయ్యేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొవాలని అన్నారు. ప్రధానంగా తనిఖీల వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకొవాలన్నారు. ప్రజలు ఎవరైనా నగదును వెంటబెట్టుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తే సరైన ఆధారాలు కలిగి ఉండాలని సూచించారు. ఆధారాలు లేనట్లయితే నగదు జప్తు చేస్తారని అన్నారు.

## పదేళ్లలో ప్రజల అవసరాలను గుర్తించింది కేసీఆర్ సర్కారే..

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆస్పత్రులు నిర్మాణం చేశామని, పేద కుటుంబాలకు ఆడబిడ్డ కాన్పు బారం కావద్దని మాతా శిశు ఆస్పత్రులు నిర్మించామని ఆయన గుర్తు చేశారు. అదికారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అబద్దపు హామీలు ఇచ్చారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు రైతులకు రైతుబంధు ఆపిన ఘనత కాంగ్రెస్‌దేనని ఆయన వివరించారు. ఎన్నికల తర్వాత రైతుబందు ఇస్తామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంత మందికి రైతుబంధు వేశారని ఆయన ప్రశ్నించారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మరిన్ని కష్టాలు తప్పవని అన్నారు. పార్లమెంట్‌లో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతునై కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి పథకాలు అమలు చేయిస్తానని, పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

**పదేళ్లలో ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టని చరిత్ర బీఆర్ఎస్‌దే..**

**ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలె.**

**– జిల్లా పరిషత్ చైర్మన్, పుట్ట మధూకర్.**

అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్సోళ్లు అభివృద్దిని మరిచి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అబద్దాలు ఆడటం, ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్సోళ్లకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. ఇటీవల కాటారంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో మంథని ఎమ్మెల్యే, మంత్రి ప్రజలను భయపెట్టేలా మాట్లాడుతున్నాడని ఆయన అన్నారు. చట్టాలను వాడుకుని కేసులు పెడుతామని, ఇప్పటికే 35ఎంఎం సినిమా చూపించామని ఇక 70ఎంఎం సినిమా చూపిస్తామంటూ మాట్లాడటంపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లోనే వాళ్ల నిజ స్వరూపం బయటపెడుతున్నారని ఆయన విమర్శించారు. గతంలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నాలుగున్నర ఏండ్లు ప్రజలకు సేవలు చేశామని, అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. పదేళ్లు అధికారంలో లేకపోయినా తానే అనేక అభివృద్ధి పనులు చేశానని గొప్పలు చెప్పుకున్నాడని, ఆనాడు ప్రజలు తమ పనుల కోసం వెళ్తే తమ ప్రభుత్వం లేదని చెప్పిన మంత్రి అభివృద్ధి పనులు ఎలా మంజూరీ చేయించారో ప్రశ్నించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఐదు మాసాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆరు గ్యారంటీలు అమలు చేస్తలేరని అడిగితే, మంత్రి ఈనాడు కేసులు పెట్టిస్తానని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజల మేలు చేయాలంటే ఒక ఇండస్ట్రీ, ఐటీ కంపెనీలాంటివి ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలే కానీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని అహంకారం ప్రదర్శించడం సరికాదన్నారు. కాంగ్రెస్సోళ్ల అహంకారం తగ్గాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునందిస్తారని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీలను, పథకాలను అమలు చేయించాలంటే ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్, గుర్రం లక్ష్మిమల్లు, నీలం సరిత శ్రీనివాస్, పొన్నం రాజేశ్వరి, తాటికొండ శంకర్, వెంకటేష్, బొమ్మగని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు..



**ఖమ్మం/తల్లాడ మే 7 (అక్షరంన్యూస్) కూసుమంచి :** మండలంలోని నాయకన్ గూడెం నుంచి కంచర్ల వీరారెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాల వారు మంగళవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఇంకా అజ్మీర తండా, హర్మాన్ తండా, గోరిలపాడు నుంచి పలువురు హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. అన్ని వర్గాల వారికి లబ్ధి కలుగుతుందని చెప్పారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని అభయమించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి.. ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ లో చేరిన వారిలో మాజీ సర్పంచ్ రాములు,మాజీ రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు మండవ వీరా నాగుల్, , మాజీ వార్డు సభ్యులు దానబోయిన నాగేశ్వరరావు,దానబోయిన శీను, బుర్రి యలమంచి,ఎండి అక్బర్ షరీఫ్, సావిత్రమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు లింగారెడ్డి,సింగం దామోదర్, జహంగీర్ షరీఫ్, కాంగ్రెస్ నాయకులు మారోజు భీష్మ చారీ,గొల్లపూడి వీరన్న, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కంచర్ల సుధీర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి..
## నాగర్ కర్నూల్ అభివృద్ధి చేసి చూపిస్తా

**- బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్**



**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి /మే 7 (అక్షరం న్యూస్):** తనను ఆశీర్వదించి నాగర్ కర్నూల్ ఎంపి గా గెలిపిస్తే అబివృధి లో నాగర్ కర్నూల్ ను అందల మెక్కిస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ అన్నారు .ఎన్నికల ప్రచారం లో భాగంగా మంగళవారం సాయంత్రం తెల్కపల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తో కలిసి భారీ రోడ్డు షో నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో వారు ఇరువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఒక్కటి మాత్రమే అమలు చేసి ఐదు గ్యారంటీలు అమలు చేసి నామని అబద్ధం చెపుతున్నారని వారి మాటలు నమ్మి మరోసారి మోస పోవద్దని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయినట్టు అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు హామీల అమలు గురించి దేవుడిపై ఒట్టు పెట్టి మరొకసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల కొండెక్కాయి. మంచినీళ్లు వస్తలేవు,పింఛన్లు వస్తలేవు. కేసీఆర్ పేద ప్రజల కోసం ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలన్నీ తీసేస్తున్నారని అన్నారు.దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ గోవిందా. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేయిస్తాం అని అన్నారు. కాంగ్రెస్ ను నిలదీయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని. ఎవరు మనకు మేలు చేశారో వాళ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటివెలుగు కళ్లద్దాలు పెట్టుకుని ఒకటో నంబరు బటన్ నొక్కాలి ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈసందర్భంగా ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ మర్రి జనార్ధన్ రెడ్డి కి భారీ గజమాల తో సత్కరించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి స్థానిక ఎంపిటిసిలు ఆర్ రమేష్ లక్ష్మమ్మ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలతో ఏకం కావాలి..

**- గడప గడపకు వెళ్లి ఓట్లు అడగాలి..**
**- మీ రైతు బిడ్డను కాపాడుకోవాలి..**
**- నామను గెలిపించు కోవాలంటూ కళ్ల నీళ్లు పెట్టుకున్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**
**- కొత్తగూడెం లో జరిగిన బూత్ స్థాయి నేతల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**




**ఖమ్మం/ తల్లాడ కొత్తగూడెం మే 7 (అక్షరంన్యూస్):** అతి తక్కువ సమయం ఉన్నందున కార్యకర్తలు బూత్ లేవలే లక్ష్యం గా ప్రజా క్షేత్రంలో ప్రజలతో మమేకమై పని చేయాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం లో ముఖ్య కార్యకర్తలు, బూతు లెవల్ కమిటీ సభ్యులుతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడప గడపకు వెళ్లి తలుపు తట్టి ఓటర్లను కలిసి ఓట్లు అడగాలని కార్యకర్తలను కోరారు. ఈ జిల్లా రైతు బిడ్డను కడుపులో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ అందరిపైనా ఉందని పేర్కొన్నారు. మీ బిడ్డగా ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేసి, తలలో నాలుకగా ఉంటానని చెప్పారు. ఓటు అనే ఆయుధాన్ని సరిగా వినియోగించాలని కోరారు. పిలిస్తే పలికే తనకు ఓటు వేసి దీవించాలని నామ అన్నారు.కాంగ్రెస్ ను హామీలపై నిలదీసి, తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే వనమా



వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అందరికి ఎల్లవేలలా అందుబాటులో ఉండే నామ నాగేశ్వరరావు ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి భుజస్కందాలపైనే ఉందని అన్నారు. ఎంతో అభివృద్ధి చేసిన తనను ఓడించారని, కనీసం ఇప్పుడైనా మళ్లీ ఆ తప్పు చేయకుండా నామ నాగేశ్వరరావు ను గెలిపించుకోవాలంటూ కళ్లనీళ్ల పర్యంతమయ్యారు. నామ ను గెలిపించుకుని, మరింత అభివృద్ధి కి అవకాశం ఇద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ కొత్తగూడెం ఇంచార్జి ఉప్పల వెంకట రమణ, వనమా రాఘవ, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, జెట్పీటీసీ, ఎం.పి.టి.సిలు ,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అబద్దాల పునాదులపై ఏర్పడింది

**- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి**
**- నాస్కబు కొండూరి రవీందర్ రావు**



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మే 7 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలో కొండూరు రవీందర్ రావు మీడియా సమావేశం నిర్వహించారు,ఆయన మాట్లాడుతూ.కెసిఆర్ బస్సు యాత్రతో కాంగ్రెస్ పార్టీ గుండెల్లో దడ పుట్టిస్తున్నాడు. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల మేలు కోసం పనిచేయాలని తపన కేసీఆర్ ది.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ రైతు రుణమాఫీ,హామీని అమలు చేయమంటే వాయిదాల మీద వాయిదాలు వేస్తున్న సిఎం అయినాడు, రైతు బందు కెసిఆర్ ప్రభుత్వం ఇస్తామంటే అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయని ఇవ్వకుండా ఆపింది కాంగ్రెస్ రైతు భరోసా15000 వేలు ఇస్తా అన్నాడు కానీ ఇప్పటి వరకు ఇవ్వాలేదు,కెసిఆర్ బస్సు యాత్రతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచిరైతుబంధు వేయించాడు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేసింది,రైతుల మీద ప్రేమతో కాదు, ఎన్నికల నేపథ్యంలోనే రైతుబంధు వేశారు. గత ప్రభుత్వం ఏ విధంగా అయితే రైతుబంధు అందరి రైతులకు ఇచ్చిందో అ విధంగానే రైతుబంధు ఇవ్వాలి.కాంగ్రెస్ పార్టీ.మోసపూరిత హామీలు,అభద్దాల పునాదులపై ఏర్పడింది.కౌలు రైతులకు ఏమైంది రైతు బంధు.కాంగ్రెస్ మోసపూరిత హామీలను చూసి ఒకసారి తెలంగాణ ప్రజలు మోసపోయారు,ఇప్పుడు మోసపోయే పరిస్థితి లేదు.రేవంత్ రెడ్డి మాటలు అన్ని మోసపూరిత మాటలు, కాంగ్రెస్ ఇచ్చిన హామీల నిలబెట్టుకోలేక అబద్ధాలు మాట్లాడుతుంది.ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల సాధనకై ఏ విధంగా రాష్ట్రం కోసం ఉద్యమం చేసామో,అదే విధంగా ఉద్యమం చేస్తాం.బిజెపి పార్టీ దేవుడు పేరు పై ఓటు రాజకీయం చేస్తుంది.బండి సంజయ్ కరీంనగర్ కి ఏమి చేయలేదన్నారు.ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ అద్యక్షుడు పాపగరి వెంకటస్వామి, జెడ్పిటిసి విజయ, లక్ష్మి ణ్ ,ఎంపీపీ వంగ కరుణ, సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు, తదితరుల పాల్గోన్నారు.

# రఘువీర్ రెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం





**నల్గొండ / అడవిదేవులపల్లి/ మే 7 /అక్షరం టౌన్ న్యూస్ :** అడవిదేవులపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కొరకు కూరాకుల గోపినాథ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగాగోపినాథ్ మాట్లాడుతూ 13వ తారీఖు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎం మిషన్ లో 3వ నెంబర్ హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి తనయులు కుందూరు రఘువీర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్, చందద్రావు చెవిటి సైదయ్యఇట్టే కోటి తదితరులుపాల్గొన్నారు.

# ఓటేసి గెలిపించి నిలదీయండి



- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోకండ
- ఓటు విలువ తెలుసుకుంటేనే బాగుపడుతం
- కాంగ్రెసోళ్లను నమ్మి నాలుగు నెలలుగా గోసపడుతానం
- బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- శ్రీమంతుడు గెలవాలా బొగ్గు గాని కార్మికుడు గెలవాలా
- ప్రజాసంక్షేమం...అభివృద్ధి గురించి ఆలోచన చేయాలే
- కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించునే బాధ్యత మన అందరిది
- మాజీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 07 అక్షరం న్యూస్:** ఓటేసి గెలిపించి సంక్షేమం కోసం నిలదీయండి అని పెద్దపెల్లి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని మార్కెట్ చౌరస్తాలో పెద్దపెల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ తో కలిసి కార్నర్ మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు విలువ తెలుసుకోకపోతే మన బాగుపడుమని గుర్తించాలన్నారు. మన ఓటుతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన మంథని ఎమ్మెల్యే నిన్నటి వరకు అనేక సమావేశాల్లో భయభ్రాంతులకు గురి చేశారని, ఇప్పటి వరకు 35ఎంఎం ట్రైలర్ చూపించామని, ఇక నుంచి 70ఎంఎం సినిమా చూపిస్తామని మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అలాంటి ఎమ్మెల్యే ఈనాడు మన ఓటు కోసం ఉపాధి హామీ పని ప్రదేశాలకు వచ్చి గరీబోళ్ల నడుమ కింద కూర్చున్నాడని, ఓటుకు ఉన్న విలువ అలాంటిదని ఆయన వివరించారు. ఆనాడు ఓటు హక్కు కేవలం ధనవంతులు, విద్యావంతులు, భూస్వాములు, ఇన్‌కం టాక్స్ కట్టేవాళ్లకు మాత్రమే ఉండాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, బ్రాహ్మణీయ పాలకులు అంటే డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ అందరికి ఓటుహక్కు ఉండాలని కొట్లాడి ఓటుహక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి నాలుగు నెలలుగా గోసపడుతున్నామని,మళ్లీ నమ్మితే ఐదేండ్లు ఆగమై పోతామని అన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాలు చెప్పి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయకపోగా కేసీఆర్ ఇచ్చే రూ. 2016పించన్ సొమ్మును రూ. 2వేలు మాత్రమే ఇస్తున్నారని ఆయన అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ప్రజలకు ఇబ్బందులు రానియ్యలేదని, ప్రజల అవసరాలను గుర్తించే పథకాలకు రూపకల్పన చేశారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా నాలుగున్నర ఏండ్లు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించానని, అభివృద్ధి పనులు చేస్తే బాగా డబ్బులు సంపాదించుకుంటున్నాడని కాంగ్రెసోళ్లు బదనాం చేసి ప్రజల నుంచి దూరం చేశారని అన్నారు. గత ఎన్నికల్లో వంద కోట్లు ఖర్చు చేసి అధికారం చేజిక్కించుకున్నది ఎవరో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. తనలాంటి గరీబోళ్ల పైకి రావద్దని, రాజకీయంగా ఎదుగవద్దని కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, 50ఏండ్లు వాళ్ల అధికారం ఇస్తే ఏం చేశారని ఆలోచన చేయాలన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ప్రజల్లోకి వచ్చిమాయమాటలు చెప్తున్నారని, అబద్దాలతో అధికారంలోకి రావడం కాంగ్రెస్ నాయకులకు అలవాటేనని, అలాంటి అబద్దాలను నమ్మి మళ్లీ మోసపోవద్దని ఆయన సూచించారు.

జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ .. శ్రీమంతుడు కావాలా బొగ్గు గని కార్మికుడు కావాలా అని ఆలోచన చేయాలని గరీబోడికి బలమైన ఆయుధం ఓటు అని, ఓటు విలువ ఎంత గొప్పదో ఆలోచన చేయాలని మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టమధూకర్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సేవలు, అభివృద్ధి పనులు చేసిన కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే మనకు అండగా ఉంటారని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకవుతారని ఆయన తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ స్ మండల అధ్యక్షులు శంకేష్ రవీందర్, జడ్పిటిసి మేదరవైన శారద కుమార్, వైస్ ఎంపీపీ కాపరువేన శ్రీదేవి భాస్కర్,తాజా మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, టీబీజీకేఎస్ నాయకులు మిరియాల రాజిరెడ్డి, నాగెల్లి సాంబయ్య, బుద్ధి ఉదయ్,గద్దల శంకర్,మల్లయ్య, బొడ్డు వినయ్, కుమారస్వామి,వెంకటేష్, రాజు, రమేష్ అధిక సంఖ్యలో మహిళలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

**- వంగర మాజీ సర్పంచ్ ఆలూరి రజిత**



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 07(అక్షరం న్యూస్):** మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని వంగర మాజీ సర్పంచ్ ఆలూరి రజిత విమర్శించారు. మంగళవారం మండలంలోని వంగర గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలంటూ ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో ఆయన ఉద్యమాన్ని నడిపించారని, కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బిజెపి మోసపూరిత మాటలు నమ్మొద్దని గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండె సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ నల్లగొని రాజు, వార్డు సభ్యులు గిన్నారపు కుమారస్వామి, రొడ్డ శ్రావణ్, గజ్జల వెంకటస్వామి, నల్లగొని కళ్యాణి, శ్రీదేవి, రామారావు, కొమురయ్య, బత్తిన అశోక్, దొంత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్‌కు ఎంపీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

**- బిఆర్ఎస్ నేతల ఇంటింటా ప్రచారం**





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 7 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న ఆరు హామీలు ఆటకెక్కాయని, వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీలు ఉచిత ప్రయాణం తప్ప ఏఒక్కటి సాధ్యం కాలేకపోయిందని కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టి బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం కృషి చేయాలని క్లస్టర్ ఇంచార్జ్ గూడ కిరణ్ కుమార్ అన్నారు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారము మంగళవారం రఘునాథపల్లి మండలం కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలసిఇంటింటా ప్రచారం తో పాటు, ఉపాధి కూలీల వద్దకు వెళ్లి మజ్జిగ పంపిణీ చేశారు ఈసందర్భంగా గూడ కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వంద రోజులలో ఆరు గ్యారంటీ పథకాలు అమలు పరుస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు పరచకపోవడంతో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత పెరిగిందని అన్నారు. అమలుపరచలేని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ చెప్పే మాటలను నమ్మే ధోరణిలో తెలంగాణ ప్రజలు లేరని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అత్యధిక పార్లమెంటు స్థానాలు బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ అభ్యర్థి సుదీర్ కుమార్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఇందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల వలె పని చేయాలని వెల్లడించారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు దేవర యాకయ్య, ఇమ్మడిశెట్టి రఘురాం, మర్కాల మహేందర్, ఇమ్మడిశెట్టి కరుణాకర్, మల్కాపురం అన్వేష్, కొలుపుల రాజు, జీకేఆర్, మహమ్మద్ రహీం, పేర్ని అనిల్, మహమ్మద్ అక్రమ్, కుమార్, కడారి సురేష్, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్‌రెడ్డిని భారీ మేజారిటీతో గెలిపించాలి





**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్**

**నల్గొండ/ అడవిదేవులపల్లి/ మే 7/ అక్షరం టౌన్ న్యూస్:** అడవిదేవులపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదల శ్రీనివాస్ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజారిటీ తో గెలిపించి పార్లమెంట్ కు పంపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ చైర్మన్ కంచుకోమ్ముల శ్రీనివాస్ మండల నాయకులు బండి నాగేశ్వరరావు,పెద్దింటి రామ్మూర్తి,బండి నరసింహారావు,బిసి సెల్ అధ్యక్షుడు రావుల నాగేశ్వరరావు, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు గొడుగు హనుమయ్య,కలకొండ హరీష్,కుర్ర అశోక్,బిక్షం,మల్లికార్జున్,పేర్ల గంగరాజు,అజయ్, రామయ్య ,లక్ష్మయ్య,సైదయ్య, ఇండ్ల నాగి కామిశెట్టి యశ్వంత్ పొన్నపోలు రవి పోచమ్మల నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ అభిమానులు పాల్గొన్నారు.

## ఫలితాల్లో దూసుకు పోతున్న

# మైనారిటీ గురుకులాలు

- పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు
- కార్పొరేట్ సంస్థల కు ధీటుగా ఫలితాలు
- బోధన సిబ్బంది పాత్ర అమోఘం
- ఫాతిమా షేక్ పేరు మీదుగా మార్చాలని వినతి








**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) మే 7 , అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలో మైనార్టీ గురుకుల పాఠశాలల తో పాటు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ఉత్తీర్ణత సాధించడం లో సఫలమయ్యారని చెప్పుకోవచ్చు.ఈ మధ్యే విడుదలైన పదవ తరగతి తో పాటు ఇంటర్ ఫలితాల్లో మంచి స్కోరు సాధించారు. జిల్లాలో రామగుండం, మంథని, పెద్దపల్లి లో గురుకుల పాఠశాలలు,కళాశాలలు ఉన్నాయి,రామగుండం బాలుర కళాశాలలో 80 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది.85 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 68 విద్యార్థులు ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించారు.ఇంటర్ రెండో సంవత్సరం లో వెయ్యి మార్కులకు గాను 975 మార్కులు సాధించి విద్యార్థులు తమ సత్తా చాటారు. రామగుండం లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఏం.పి.సి.విభాగం నుంచి 470 మార్కులకు 462,బి.పి.సి విభాగం 440 మార్కులకు 430 మార్కులు పొంది టాపర్లుగా నిలిచారు. మంథనిలో 10 వ తరగతి ఉత్తీర్ణత 100 శాతం తో పాటు 10 జి.పి.ఏ సాధించి అమ్మాయిలు తమ సత్తా చాటారు. ఇక్కడ నుంచి ఇంటర్ బి.పి.సి.మొదటి సంవత్సరంలో 30 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరు కాగా 22 మంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించడంతో పాటు 440 మార్కులకు గాను 432 మార్కులు సాధించగలిగారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 29 మంది ఉత్తీర్ణులయ్యారు.1000 మార్కులకు 980 మార్కులు సాధించారు. ఏం.పి.సి. విభాగం లో 16 మండి విద్యార్థులకు 14 మంది ఉత్తీర్ణత సాధించారు.వెయ్యి మార్కులకు 975 మార్కులు సాధించడంలో సఫలమయ్యారు.జిల్లా కేంద్రమైన పెద్దపల్లి లో కూడా ఉత్తీర్ణత శాతం అభినందనీయంగా ఉందని చెప్పవచ్చు. 10వ తరగతిలో 50 విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 88.6 శాతం ఉత్తీర్ణత బాలికలు సాధించారు.44 మంది అమ్మాయిలు పరీక్షల్కు హాజరు కాగా 39 ఉత్తీర్ణులయ్యారు,ఇంటర్ రెండవ సంవత్సరంలో 38 విద్యార్థినులు పరీక్షలు రాయగా 36 అమ్మాయిలు పాసయ్యారు. ఏం.ఈ.సి. మొదటి సంవత్సరంలో 500 మార్కులకు 472 సాధించారు.సి.ఈ.సి. విభాగం లో 500 మార్కులకు గాను 467 మార్కులు సాధించి ముందంజలో ఉన్నారు. ప్రభుత్వం పెద విద్యార్థుల కోసం ప్రవేశ పెట్టిన ఈ గురుకులాలు మైనారిటీ యువతి యువకులకు ఓ ఆసరాగా మారుతున్నాయి. ఇందుకు పైన వచ్చిన ఫలితాలే నిదర్శనం. మైనారిటీ గురుకులాల ప్రారంభ దశ లోనే ఎంతో మంధి సామాజిక కార్య కర్తలు.ప్రభుత్వం మైనార్టీ కళాశాలల విద్యార్థుల సంఖ్య పెరగాలని, మైనారిటీ కుటుంబాలలో అవగాహన కార్యక్రమాలు గ్రామ గ్రామన నిర్వహించారు, సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త అబ్దుల్ హకీం ఏకంగా ఆటో కిరాయ పై తీసుకుని దానికి ఓ మైకు అమర్చుకుని ఊరూరా తిరుగుతూ మైనారిటీ కుటుంబాల్లో అవగాహన కల్పించేందుకు ఎంతో శ్రమించారు.ఈ విద్యా వ్యవస్థ ఎదుగుదల కోసం ఎంతో మంధి తమ వంతు పాత్ర పోషించారు. విద్యార్థిని విద్యార్థులను ఉత్తేజ పరిచి,వారి తల్లిదండ్రులకు విద్యా ప్రాముఖ్యత వివరిస్తూ,వారిని అక్షరాస్యులు గా తీర్చి దిద్దడం లో అధికారుల పాత్ర అభినందనీయం, వీరు చేసిన సూచనల మేరకు టీచింగ్ స్టాఫ్,నాన్ టీచింగ్ స్టాఫ్ అందరూ అడ్మిషన్ ల కోసం అంకిత భావంతో పని చేశారని నిక్కచ్చిగా చెప్పుకోవచ్చు.అలాగే ప్రతి గ్రామంలోని మత పెద్దలు ,విద్యావంతులు,పెద కుటుంబాల్లో మైనారిటీ కళాశాలల పై అవగాహన కల్పించి వారి లో ధైర్యం నింపడమే కాకుండా కళాశాలలో అడ్మిషన్లు తీసుకుని విద్యావంతులుగా ఎదగడం కోసం కృషి చేసిన వారెందరో ఉన్నారు. లక్షల రూపాయల ఫీజు తో కార్పొరేట్ కళాశాలలో చదివే ఇతర విద్యార్థులకు ధీటుగా, ర్యాంకులు సాధించడం అంటే అంత సులువైన పని కాధు,ఇదొక సమిష్టి కృషి, క్రింది స్థాయి ఉద్యోగి నుంచి ప్రిన్సిపల్ స్తాయి వరకు అందరూ శ్రమించారని చెప్పుకోవచ్చు.ముఖ్యంగా అధికారులు, కళాశాల సిబ్బంది సేవలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మైనారిటీ సమాజం ఈ గురుకుల విద్యా సంస్థల గురించిన అవగాహన తమ సమాజంలో ఇంకా చాలా వరకు కల్పించాల్సిన అవసరం ఉంధి. సమాజం లో నిరక్షరాస్యత నిర్మూలించ బడటానికి భాధ్యతగా ప్రభుత్వ అవకాశాలను పూర్తి గా సద్వినియోగ పర్చుకోవాలని తమ వంతు గా ప్రజలను జాగృతం చేయాలి. విజయం,ఏ ఒక్కరితో సాధ్యం కాదని, ఇదొక సమిష్టి కృషి గా ప్రముఖ విద్యావంతులు,మేధావులు వీరిని అభినందిస్తున్నారు. కాగా విద్యార్థినులను ప్రోత్సహించే విధంగా తెలంగాణ గురుకుల కళాశాలలకు ఫాతిమా షేఖ్ పెట్టాలని ఈ మధ్యే ఓ సామాన్య పౌరుడు ముఖ్యమంత్రి కు ఉత్తరం రాశారు, ఒక వేళ అదే జరిగితే ఈ గురుకులలు టాపర్ లకు కేంద్రాలు గా కూడ మారవచ్చు.విద్యార్తినులు ఫాతిమా షేక్ ను స్ఫూర్తిగా తీసుకుని ఇంకా పురోగతి సాధించ వచ్చు. ఇక టాపర్ గా నిలిచిన విద్యార్తినులు నిండిన ఆత్మ విశ్వాసం తో తాము సాధించగలమనే సందేశం ఇస్తూ పై చదువుల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇదొక శుభ పరిణామం.








• (మహమ్మద్ యూసుఫ్ అలీ)